విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
5-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 155

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు.

# సన్నబియ్యం తీసుకున్న వారంతా ఓటేయాలి

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి





- మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా
- రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం
- తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్
- తెలంగాణ తల్లి మన సోనియమ్మ
- మిర్యాలగూడ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

**మిర్యాలగూడ, ప్రభాత సూర్య:** మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం

మిగతా 2లో

తెలుగు చిత్ర పరిశ్రమకు

# పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



మిగతా 2లో

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం



- ఎస్సీఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు
- నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సిఎం రేవంత్
- మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్

తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు.

**మహబూబ్‌నగర్, ప్రభాత సూర్య:** కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో



# వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం


- ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి బండి సంజయ్
- పోలీసులు నిష్పక్షపాతంగా ఉండాలని హితవు

మిగతా 2లో

# ముగ్గురు మంత్రులకు ప్రతిష్టాత్మకం ఖమ్మం

- ప్రచారంలో ముందున్న మంత్రి పొంగులేటి
- విభేదాలు రాకుండా జగ్రత్త పడ్డ అమాత్యులు

**ఖమ్మం ప్రభాత సూర్య:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ముగ్గురు మంత్రులకు ప్రతిష్టాత్మకంగా మారాయి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి,



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు

# క్లీన్ చిట్

- పార్టీ మారిన దాఖలాలు లేవన్న స్పీకర్
- స్పీకర్ తీర్పును స్వాగతించిన సంజయ్
- తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నాని వెల్లడి

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సంజయ్

మిగతా 2లో



# కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా సీఎం రేవంత్ రెడ్డి బినామీ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు
- కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు.



# పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

- తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బ్జడెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ





పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్దిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించా లని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్‌కు పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదని సీఎం విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం డిమాండ్ ఉందని, రాబోయే బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించి పేదల ఆత్మగౌరవాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజలపై కోపంతో ఓూఒఃఅ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఓూఒఃఅ ప్రమాదంలో 8 మంది మృతి చెందితే మామ?అల్లుళ్ల సంబరాలు చేసుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. గంజి గతి లేని నాయకులు బెంజ్ కార్లు కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మిగితా నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి, కానీ ఓటు మాత్రం కాంగ్రెస్‌కే వేయాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని సీఎం ఆరోపిస్తూ.. జాతిపిత ఎవరన్న ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్‌నే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే తెలంగాణ తల్లి అని స్పష్టం చేశారు. రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తూ, 'కాంగ్రెస్ గెలిస్తే పేదవారు గెలుస్తారు' .

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమిషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. రాష్ట్రంలో రైల్వేకు రూ.5,400 కోట్లకుపైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. కొన్నివర్గాలను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఆరాటపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత పెడుతోంది. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోంది. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపట్లేదు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారు. రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం' అని నితిన్ నబీబ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ.

## తెలుగు చిత్ర పరిశ్రమకు

# పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు' అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు

# క్లీన్ చిట్

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే పరిగణిస్తున్నామని స్పీకర్ తీర్పు ఇచ్చారు. దీనికి సంబంధించిన గెజిట్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. సంజయ్‌పై అనర్హత కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇక, పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. సంజయ్ సహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19కి వాయిదా వేశారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యేకు కూడా క్లిన్ చిట్ ఇచ్చేశారు స్పీకర్. స్పీకర్ ఇచ్చిన తీర్పుపై జగిత్యాల ఎమ్మెల్యే స్పందిస్తూ... ' నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. బీఆర్ఎస్ పార్టీలోనే గెలిచా. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చా. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ బిల్లులు ప్రవేశపెట్టి, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్ పార్టీని, అధిష్టానాన్ని విమర్శించలేదు. స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది ఎలక్షన్ కోసం కాదు.. అభివృద్ధి కోసం ఆరాటం. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా' అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. నా జీతం నుంచి నెలకు రూ. 5 వేలు బీఆర్ఎస్ పార్టీకి కట్ అవుతున్నాయి. నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యానించారు. కడియం నీతులు చెప్పడం ఆపు. నువ్వు కాంగ్రెస్‌లో చేరావని స్పీకర్ ముందు అంగీకరించు. దిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాలయాపన చేసి అనర్హత నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు.

## ముగ్గురు మంత్రులకు

# ప్రతిష్టాత్మకం ఖమ్మం

తుమ్మలలు తమ ప్రాంతాల్లో పట్టుకోసం యత్నిస్తున్నారు. మంత్రి పొంగులేటి ప్రచారం ముందున్నారు. మున్సిపల్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. నామినేషన్ల ఉప సంహరణ పక్రియ ముగియడంతో పోటీలో ఉండే అభ్యర్థుల లెక్క తేలింది. చివరి రోజు ఆయా పార్టీలు తమ క్యాండేట్లకు బీ ఫామ్స్ అందజేయగా, టికెట్ ఆశించి భంగపడిన పలువురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. మిగిలిన వారు రెబల్స్ గా మారి బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలకు ఆయా పార్టీల గుర్తులు ఇవ్వగా, ఇండిపెండెంట్లకు ఆఫీసర్లు గుర్తులు కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇక రాఝకీయాలు వేడెక్కాయి. మంత్రి పొంగులేటి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచార ఉధృతి పెంచారు.

# కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా సీఎం రేవంత్ రెడ్డి బినామి

బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ స్కాములను ఒక్కొక్కటిగా బయటపెడుతున్నామని, మూసీ నది పేరిట లక్షల కోట్ల దోపిడీని బీఆర్ఎస్ అడ్డుకుందని అన్నారు. లగచర్లలో అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవాలని చూస్తే బీఆర్ఎస్ అడ్డుకుందని, హిల్ట్ పాలసీలో లక్షల కోట్ల కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిందని చెప్పారు. అలాగే, సింగరేణి అవినీతినీ తమ పార్టీ బయటపెట్టిందని కేటీఆర్ వెల్లడించారు. కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి బినామి కంపెనీగా కేటీఆర్ అభివర్ణించారు. జనవరి 23న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కేఎల్ఎస్ఆర్‌పై సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిందని, దివాళా తీసిన కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించిందని ఆయన చెప్పారు. కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రాకు రూ.6 వేల కోట్ల టెండర్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి బినామి చీఫ్ మినిస్టర్ అని, ఆయన్ను వెనుక నుంచి వేరే వాళ్లు నడిపిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేఎల్ఎస్ఆర్‌కు అప్పగించారని కేటీఆర్ తెలిపారు.





# అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది

## ప్రచారంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, ఫిబ్రవరి 04(ప్రభాత సూర్య):** చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 02వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జడల పూలమ్మ -- మల్లయ్య, 09వ వార్డు అభ్యర్థి ఏర్పుల పరమేష్,- 10వ వార్డు అభ్యర్థి సిలువేరు మౌనిక -- శేఖర్ చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 02వ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు సిసి రోడ్ల నిర్మాణ పనులు ఇప్పటికే చేపట్టామని పేర్కొన్నారు. తాను పేదల బాధలు తెలిసిన వ్యక్తినని, మొదటి దఫాలోనే 3500 ఇండ్లను మంజూరు చేసి ప్రతి గ్రామానికి అందించామని తెలిపారు. 2014--2018 మధ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చిట్యాల పట్టణంలో 240 ఇండ్ల నిర్మాణం చేపట్టిన విషయంను గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల పాలుజేశాయని విమర్శించిన ఆయన, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీనరసింహ, పోకల దేవదాసు, అంతటి నరసింహ, మారగొని ఆంజనేయులు, బెల్లి సత్తయ్య, జగిని బిక్షం రెడ్డి, కొసనం అశోక్, పాటి మాధవరెడ్డి, జడల సుమన్, సల్ల రాజు, కల్లెం నరసింహ, లింగస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఆశీర్వదించండి... అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తా

## 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసార్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్.ఫిబ్రవరి04. ప్రభాత సూర్య :** ఏడవ వార్డు అభివృద్దే శ్రేయస్సుగా భావించి వస్తున్నానని, తను ఆశీర్వదించి ఏడో వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరుతూ ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏడవ వార్డులో మరింత అభివృద్ధి సాధించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో చేయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపిస్తే ఏడవ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఏ పార్టీకి కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఏడవ వార్డు అభివృద్ధి సాధ్యమన్నారు. ఏడవ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

## శిల్పా లేఅవుట్ లో వీధి దీపాల సమస్యలకు పరిష్కారం... కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రభాత సూర్య) :** కుకట్‌పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని శిల్పా లేఅవుట్, శ్రీలాపా పార్క్ ప్రైడ్, ఎస్ఎంఆర్, విశ్వాంబర కమ్యూనిటీలలో బుధవారం వీధి దీపాల ఏర్పాటు పనులు విజయవంతంగా చేపట్టారు. అదేవిధంగా, కొన్ని ప్రాంతాల్లో పాడైన స్ట్రీట్ లైట్లకు మరమ్మతులు కూడా పూర్తి చేశారు. వాహనం, ఎలక్ట్రికల్ సిబ్బంది అందుబాటు వీధి దీపాల పనులకు సంబంధించిన వాహనం, ఎలక్ట్రికల్ రిపేర్ సిబ్బంది నేడు కాకుండా మరొక రోజు నుంచి అందుబాటులోకి వస్తారని తెలియజేస్తున్నాము. కమ్యూనిటీ పెద్దల సహకారంతో పనులు ఈ కార్యక్రమాలు అన్నీ సంబంధిత గేటెడ్ కమ్యూనిటీ పెద్దలతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించడం జరిగింది. ఇదే విధంగా, ఇటీవలే కెపిహెచ్‌బీ సిక్స్ ఫేజ్ కాలనీలో కూడా వీధి దీపాలను వెలిగించారు. ప్రజల మధ్యే ఉండి నిరంతర సేవలు గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వీధి దీపాల సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజల మధ్యే ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నాము. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందేలా మా ప్రయత్నాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ పెద్దలకు, స్థానిక ప్రజలకు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, శివ యువగళం టీమ్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సేవా కార్యక్రమాలకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఇంచార్జ్ బండి రమేష్ కు, కోఆర్డినేటర్ లక్ష్మణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 33, 24 వార్డులలో మార్నింగ్ వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మాధవి గాచీ రమేష్ అదేవిధంగా 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న జయమ్మ శ్రీనివాసులు ని మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతూనే ఇప్పటికీ వనపర్తి పట్టణంలో 50 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం, 23 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణం రాజభవణ పునరుద్ధరణ గల్లీలలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటుపది సంవత్సరాల పాలనలో మురికి కూపాలుగా మారిన కాలనీలలో డ్రైనేజీల నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి కాలనీలను సుందరంగా మార్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన అన్నారు. మరో 8సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని వనపర్తిని అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు యువకులు, మహిళలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటింటి ప్రచారంలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆగు అశోక్

**చిట్యాల, ఫిబ్రవరి 04(ప్రభాత సూర్య):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అగు అశోక్ ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు కారు గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు తరుణ్ ,ఫాసిల్, సాయిరాం, సలీం, వెంకన్న ,శ్రీశైలం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి ని గెలిపించండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 04(ప్రభాత సూర్య):** నిరంతరం వ్యవసాయ కూలీల పక్షాన పోరాడుతున్న పోచంపల్లి మున్సిపల్ 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం పోచంపల్లి పట్టణంలోని 4వ వార్డులో యాదగిరిని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం కావాలని, కూలి రేట్లు పెరగాలని, ఉపాధి హామీ చట్టం కావాలని అనేక ఉద్యమాలు నిర్వహించి వాటిని సాధించడంలో కీలక పాత్ర పోషించామని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వచ్చిన తర్వాతనే వ్యవసాయ కూలీల సామాజిక, ఆర్థిక స్థితిగతులలో మార్పులు వచ్చాయని తెలిపారు. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీల ఏర్పాటు పేరుతోటి ఉపాధి హామీ పనులను పట్టణాల్లో బందు పెట్టారని దానితో వ్యవసాయ కూలీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే మున్సిపల్ పట్టణాల్లో ఉపాధి హామీ పనులను కల్పిస్తామన్న హామీని అమలు చేయలేక కూలీలను మోసం చేశారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మొత్తం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి పెట్టుబడుదారులకు, భూస్వాములకు అనుకూలమైన జి రామ్ జి చట్టాన్ని తెచ్చి కూలీల బతుకు ఆగం చేస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. 2005 సంవత్సరం కన్నా ముందు కూలీలు పొట్ట చేత పట్టుకొని ఏ విధంగానైతే వలసలు పోయారో అదే విధానాన్ని మళ్లీ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు. నాలుగో వార్డులో ఇప్పటిదాకా పరిపాలన చేసిన బిఆర్ఎస్ కౌన్సిలర్ కానీ, ఇప్పుడు పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు కానీ వార్డు అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. వార్డుపై సంపూర్ణ అవగాహన కలిగి, అభివృద్ధి కోసం పాటుపడె సిపిఎం నాయకుడు, అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి ని వ్యవసాయ కూలీలు, రైతులు, సంఘటిత, అసంఘటిత కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, వార్డు నాయకులు పోతగల్ల రామచంద్రం, గుర్రు బాలయ్య, బొడిగ రాజన్ బాబు, సుల్తాన్ నాగమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా పూదరి ధనంజన్



**నల్గొండ, ఫిబ్రవరి 04(ప్రభాత సూర్య):** నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా నాంపల్లి మండలానికి చెందిన పూదరి ధనంజన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి పూదరి ధనంజన్ మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం, తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం, రానున్న బహుజన రాజ్యంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన, జోనల్ ఇంచార్జి బొడ్డు కిరణ్, జిల్లా అధ్యక్షులు రవి శంకర్ మరియు మునుగోడు నియోజకవర్గ సీనియర్ నాయకులు సామ్రాట్ కిరణ్, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు తగరం సుభాస్ చంద్రబోస్, నాయకులు సాయి తేజ, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రాపురం పట్టణంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ.

గద్వాల విజయలక్ష్మీకి


నిరసన సెగలు మిన్నంటాయి ఆమె పర్యటనలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.



**పటాన్చెరు ఫిబ్రవరి 4 ప్రభాత సూర్య:** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో దాదాపు 40 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మేయర్ గద్వాల విజయలక్ష్మీ కాన్వాయిని ఆర్ సీ పురం బిజేపి నాయకులు, స్థానికులు అడ్డుకున్నారు. స్థానిక హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో కుర్మసంఘం భవన నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ మేయర్ కాన్వాయ్ ను బిజేపి నాయకులు, కార్యకర్తలు స్థానికులు అడ్డుకోవటంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. మేయర్ కాన్వాయ్ ముందు స్థానిక కార్పొరేటర్ కు, బిజేపి, నాయకులు స్థానికుల మధ్య తోపులాటలు జరిగాయి. దీంతో పోలీసులు రంగప్రవేశం చేయటంతో వాగ్వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, బిజేపి నేతలు మాట్లాడుతూ.. హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో కుర్మసంఘం భవనాన్ని నిర్మించటంపై మండిపడ్డారు. దేవాలయాల ప్రాంగణాల్లో కుల సంఘాల భవనాలను నిర్మించటం ఏమిటంటూ ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యునిటీ భవనాన్ని నిర్మించాలని, స్థానిక కార్పొరేటర్ ఒంటెద్దు పోకడలకు ఊరు నాశనమౌతుందంటూ స్థానిక బిజేపి నేత నర్సింహా గౌడ్ మరియు స్థానికులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## వాగ్దానాలు అమలులో కాంగ్రెస్ విఫలం

- మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి
- అక్రమ అరెస్టులను ఖండించాలి
- బిఆర్ ఎస్ నేత సిద్ధార్థ



**మిర్యాలగూడ ఫిబ్రవరి 4:-( ప్రభాత సూర్య):** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వగ్దానాలు అమలు చేయడం పూర్తిగా విఫలమైంది మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక 17వ వార్డులో సిపిఎం బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ఆయనతోపాటు బిఆర్ఎస్ నాయకులు సిద్ధార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరించిందని వారి అవసరాలను తీర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ తో సిపిఎం కలిసి ఎన్నికలలో నిలబడిందని ప్రజలు కాంగ్రెస్ వ్యతిరేకంగా ఓట్లు వేయనున్నట్లు వారన్నారు. 17వ వార్డు నుండి పోటీ చేస్తున్న మధులత పోరాటాలు కుటుంబం నుంచి వచ్చిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత మల్లు స్వరాజ్యం, వెంకట నరసింహారెడ్డి కుటుంబానికి చెందిన వ్యక్తినన్నారు. కుటుంబానికి పోరాటాలు కోత్త కాదని ఎన్నికల్లో వారిని గెలిపిస్తే వార్డు సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు. బి ఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ పార్టీకి చెందిన వారిని సీఎం వస్తున్నాడు నెపంతో అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం, బిఆర్ఎస్ కలిసి ఎన్నికలు పోటి చేయటాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందన్నారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం అనంతరం సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున వార్డులో ప్రదర్శిన నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం వార్డులో ఇప్పటికి గెలిచే వాతావరణం ఏర్పడింది. కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు మల్లు గౌతమ్రెడ్డి జగదీశ్ చంద్ర, మంగారెడ్డి వరలక్ష్మి రమేష్ వంశీ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రవణ్ రెడ్డి లింగారెడ్డి, నారాయణరెడ్డి, సత్యనారాయణ, వాసు, సురేష్ లు పాల్గొన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సహృదయ వయోవృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్యశిబిరం





**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 04(ప్రభాత సూర్య):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఇన్నర్ వీల్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరాన్ని, క్యాన్సర్ నివారణకై, క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత పాల్గొని మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ చట్టంలో ఉన్నటువంటి హక్కులను వారికి తెలియజేసి రాజ్యాంగం ప్రకారం సమన్యాయం పొందడానికి వయో వృద్ధులకు అర్హతలు ఉన్నాయని, అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందజేయడం. ప్రతి ఒక్కరిని సమానంగా చూడడం వారికి కల్పించిన హక్కులతో సాధికారత పెంచేలా చేయటం న్యాయ సేవలో భాగమని, దీనికై బుధవారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఆశ్రమములో ఏర్పాటు చేసినట్లు తెలియచేసి, గుట్కా, బీడీ, సిగరెట్టు మానివేయాలని, మానివేయటానికి యోగ అలవాటుచేసుకొని మత్తు పదర్థాలావైపు తమ మనస్సు మరలకుండా చూసుకోవాలని, వృద్ధులు పొగాకు, గుట్కా, పాన్ మసాలా,చుట్ట, బీడీ లాంటి పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియచేసారు. వృద్ధాశ్రమంలోని వృద్ధుల బాగోగులను బాగా చూసుకోవాలని ఆశ్రమ నిర్వాహములకు తగు సూచనలు చేసారు.ప్లాస్టిక్ విపరీత ఉపయోగాన్ని కూడా నియంత్రించుకోవాలని, ఏవైనా న్యాయ సహాయం కావాల్సిన వారు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి న్యాయ సహాయం పొందవచ్చు అని తెలియజేశారు. ఈ సదస్సులో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. వీణ డాక్టర్ జయశ్రీ కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులకు క్యాన్సర్ నివారణ, క్యాన్సర్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసి వయోవృద్ధులకు వైద్య సేవలను అందించి మందులను అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ జి లక్ష్మనరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా వృద్ధులు తమ ఆరోగ్యంలో జాగ్రత్తలు పాటించకపోతే వారి ఆరోగ్యం పాడవుతుందని చెప్పారు. పొగాకు ఉత్పత్తులు తినేవారు విధిగా మానుకోవాలని, ఆశ్రమ నిర్వాహకులు కూడా వాటికి దూరంగా వృద్ధులను ఉంచాలని సూచించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వీణ మాట్లాడుతూ నేడు క్యాన్సర్ ఎంతో భయంకరమైన వ్యాధి అని వచ్చిన మొదటి దశలో మాత్రమే గుర్తిస్తే నయం చేయవచ్చునని ఆ తదుపరి క్యాన్సర్ను నయం చేయడం తీవ్ర కష్టమైందని, ముఖ్యంగా వృద్ధులు పొగాకు ఉత్పత్తులు, సిగరెట్, బీడీ లాంటివి ఉపయోగించకూడదని తెలిపారు. డాక్టర్ జయశ్రీ మాట్లాడుతూ తను తరచూ ఈ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైద్య శిబిరాలలో వైద్య సేవలు అందిస్తున్నానని, వృద్ధులు తమ ఆరోగ్యం పట్ల డాక్టర్లు చెప్పినటువంటి నియమాలు పాటించాలని, వ్యాధులు ముదిరాక న్యాయం చేయడం కష్టమవుతుందని తెలిపి, ఆశ్రమ నిర్వాహకులు వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ వైస్ చైర్మన్ రెడ్డి బాలాజీ, జిల్లా డైరెక్టర్లు జంపాల అంజయ్య, రాంబాయమ్మ, ఎస్. ఎన్. చారి, డివిజన్ డైరెక్టర్ రామ్ రెడ్డి ,పట్టణ డైరెక్టర్, కె. చంద్రశేఖర్, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బి.మచ్చగిరి, లావణ్య, అరుణ, రేణుక,ఆశ్రమ నిర్వాహకులు ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కార్ గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాద్రి ప్రిథ్వీరాజ్ ప్రజలను కోరారు





**పటాన్చెరు ఫిబ్రవరి 4 ప్రభాత సూర్య:** నియోజకవర్గం లోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారంలో బీఆర్ఎస్ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్ నాగులమ్మ దేవాలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో 23వ వార్డు అభ్యర్థి గాయత్రి పాండు, 24వ వార్డు అభ్యర్థి శ్రీమతి పెలిమెలి లత -- వెంకట్ ముదిరాజ్, 25వ వార్డు అభ్యర్థి జంగంపేట్ సాయిబాబా తో కలిసి ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల రంగాల్లో చారిత్రాత్మక అభివృద్ధి సాధించిందని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని పాలన సాగించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, పార్టీ విజయదిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడీల కుమార్ గౌడ్, సుధీర్ రెడ్డి, మన్నే రాజు, సత్యనారాయణ, నవీన్ గౌడ్, మధు, శివ గౌడ్తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఎమ్. పి. ఆర్.యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సాన్వి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారి సేవలు సద్వినియోగం చేసుకోండి

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 04(ప్రభాత సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సాన్వి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు మన గ్రామానికి విచ్చేసి తేదీ 05-02-2026 రోజున ఉదయం 7 గంటల నుండి ఇంటింటికి తిరుగుతూ... 240 /=కట్టుకొని ఐదు సంవత్సరాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. కావున ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు జాగ్రత్త ఒళ్ళు చింతపండు అవుద్ది



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4:-( ప్రభాత సూర్య):** మాజీ మంత్రి జానారెడ్డి చెప్పులు మోసిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు జాగ్రత్త ఉండు ఒళ్ళు చింతపండు అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఘాటుగా విమర్శించారు. బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో జరిగిన ప్రజపాలన- ప్రగతికి బాట క్రింద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత మొదటి ఎన్నికల్లో జానారెడ్డి చలవతో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పిస్తే కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో ఎమ్మెల్యే అయిన నీవు బిఆర్ ఎస్ లోకి జానరెడ్డిని మోసం చేసిన ఘనుడు భాస్కర్ రావు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను విత్ డ్రాలు చేసుకోమని బెదిరిస్తున్నావట జానారెడ్డి లాంటి సౌమ్యలం కాము జాగ్రత్త భాస్కర్ రావుకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు.

# నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదు

## ఆలయ ధర్మకర్తల మండలి ఖండన శ్రీవారి ఆలయ అభివృద్ధి రాజకీయరంగు పులమొద్దు




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 04 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి(శ్రీవారి) దేవాలయ ప్రాంగణంలో అఖిలపక్షం పేరుతో కొంతమంది నాయకులు ఆలయ పాలకమండలి పై మంగళవారం ఆదరా బాదరగా సమావేశం ఏర్పాటు చేసి నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని కమిటీ చైర్మన్ కానుగంటి నరేందర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ్యుల తోపాటు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని మాట్లాడారు. ఆలయ సమీపంలో నూతనంగా వెలుస్తున్న ఒక ఆలయం పేరుతో తాము డబ్బులు వసూలు చేశామని బహిరంగంగా అనడం తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. కొంతమంది నాయకులు వక్రబుద్ధి తో పనిగట్టుకుని స్థానిక ప్రజా ప్రతినిధి పై, పాలకమండలి పై బురద జల్లాలనే ప్రయత్నం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని వారు ఘాటుగా ప్రశ్నించారు. శ్రీవారి ఆలయ అభివృద్ధి కోసం నూతనంగా నిర్మిస్తున్న (సాహస అర్జున)ఆలయ సభ్యులు లిఖితపూర్వకంగా చెక్కును ఆలయ ఈఓ. అధికారికి అందజేశారని ఇది ఆలయ పాలకమండలి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిసిందేనని వెల్లడించారు. దీనికి సంబంధించి రసీదు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇకపై ఇష్టా రాజ్యాంగ ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొలుకులు జగన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రీవారి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాజకీయ రంగు పులమొద్దని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు రాకుండా ఉండడానికి శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న అన్ని దేవాలయాలను దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి వచ్చే విధంగా సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు పునఃపరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికంగా ఉండే తమకు ఎలాంటి సమాచారం లేకుండా కనీసం మీడియా దృష్టికి తీసుకురాకుండా పలువురు నాయకులు చేసిన ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. ఇటువంటి చిల్లర, మల్లర రాజకీయాలు మానుకొని ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వి.గణేష్, శ్రీవారి ఆలయకమిటీ సభ్యులు వేణు గౌడ్, బుచ్చిరెడ్డి, సునీత, రాజు, స్థానిక నాయకులు డి. పాపులు గౌడ్, సంజీవరెడ్డి, పి. సతీష్ రెడ్డి, డి.సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ స్టేట్ అల్ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ క్యాలండర్ ఆవిష్కరించిన తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 04( ప్రభాత సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ అల్ సీనియర్స్ సాటిజన్స్ అసోసియేట్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ 2026 క్యాలండరను స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ మెంబెర్ ఎండీ గౌస్సోద్దీన్ ఖురేషి మాట్లాడుతూ తల్లిదండ్రుల వయోధుకుల పోషణ, సంక్షేమ చట్టం 2007, నియామవాలి 2011లోని ముఖ్య అంశాలను పరిగణలోకి తీసుకొని వృద్ధులకు న్యాయం చేయాలనీ అన్నారు. ఆస్థి పస్థులను తీసుకొని కన్న తల్లి దండ్రులను దూరం పెట్టె సంతనానికి ఆస్థి పై హక్కులు కల్పించకూడదని అన్నారు. వృద్ధుల సంక్షేమం సంఘము భవనం నిర్మాణానికి 500గజాల స్థలం ప్రభుత్వం నుండి ఇప్పించగలరని కోరారు. ఈ కార్యక్రమం లో మునుగోడు నియోజక కన్వీనర్ బద్దుల సోమయ్య,మండల వృద్ధుల కమిటీ అధ్యక్షులు ముత్యాల చంద్రయ్య, జాయింట్ కార్యదర్శులు మైలారం లచ్చయ్య, విదేశీ జనార్ధన్, మాజీ సర్పంచ్ నోముల మాధవ రెడ్డి, గ్రామ వృద్ధుల కమిటీ కోశాధికారి ఏపూరి గోపాల్ , కలిసి వృద్ధుల సమస్యలపై జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాయి నర్సింగరావు సూచనలతో ముందుకు పోవాలని నిర్ణయం చేసారు. జిల్లా కమిటీకి ప్రత్యక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## 17వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి జెర్రీ పోతుల అశ్విని భాస్కర్ ఇంటింటి ప్రచారం

**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో భాగంగా 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెర్రీ పోతుల అశ్విని భాస్కర్ ఇంటింటి బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. గెలిచిన మరుక్షణమే నూతన సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి దొంగతనాలను అరికట్టడం, ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మా ఆధ్వర్యంలో అందాయని త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, సేవ మాత్రమే నమ్ముకున్నానని, దళితులకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ, ప్రజాసేవ ప్రధాన ఎజెండా యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనలో తోడ్పడుతానని నూతన పార్కును వ్యాయామశాల, గ్రంథాలయ ఏర్పాట్లు మొదలగు వాటిని ఏర్పాటు చేపిస్తానని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని చెయ్యి గుర్తుపై ఓటు వేసే అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు.





## వనపర్తి పట్నం 24 వార్డు జయమ్మ శ్రీనివాసులు గెలిపించండి

**ఎమ్మెల్యే మేఘ రెడ్డి. వనపర్తి:** వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో 24 వ వార్డులో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి జయమ్మ శ్రీనివాసులు వార్డు సమస్యల కోసం కృషి చేస్తారని వారికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని 24 వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ గుర్తు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 24వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వికలాంగుల పింఛన్లు మంజూరు చేస్తానని నిరుద్యోగ యువకులకు వివిధ బ్యాంకుల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేయిస్తానని వార్డులో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా డ్రైనేజీలు మంచినీటి సమస్యను పరిష్కరిస్తూ ప్రజల్లో ఒక కుటుంబం గా పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చుకుంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్.డీ



**పటాన్చెరు ఫిబ్రవరి 4ప్రభాత సూర్య:** మండలం లోని ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులును డాక్టరేట్ వరించింది. 'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్-ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. కొలొరెక్టర్ క్యాన్సర్ చికిత్సలో వైద్యపరంగా ఆమోదించబడిన క్యాన్సర్ నిరోధక మందులు, ఇరినోటెకాన్, సునిటినిబ్ ల చికిత్సా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి డెక్స్ట్రాన్-ఆధారిత, అల్ట్రాసౌండ్-ప్రతిస్పందించే నానోబబుల్లను అభివృద్ధి చేయడంపై డాక్టర్ ఆంజనేయులు పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం గణనీయంగా మెరుగైన ఔషధ విడుదల, జీవ లభ్యత, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలను, తగ్గిన దైహిక విషప్రక్రియను ప్రదర్శించిందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు నానోబబుల్-సహాయ ఔషధ పంపిణీని లక్ష్య, ఉద్దీపనలకు ప్రతిస్పందించే క్యాన్సర్ చికిత్సకు ఒక ఆశాజనక వేదికగా నిర్ధారిస్తాయని, భవిష్యత్తులో క్లినికల్ అనువాదానికి బలమైన సామర్థ్యాన్ని అందిస్తాయని వివరించారు. డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉన్న ఊరికి అండగా మిర్యాల సోదరులు.. అభివృద్ధికి ఆదర్శ సేవలు

### అంగన్వాడీ--మహిళా సంఘ భవనాలకు భూమి పూజ

### భూమి కొనుగోలుకు భారీ ఆర్థిక సహాయం చేసిన మిర్యాల సోదరులు

### దాతల సహకారం అభినందనీయం : సర్పంచ్ పిల్లల సందీప్




**వేములపల్లి ఫిబ్రవరి 04 ప్రభాత సూర్య న్యూస్:** ఉన్న ఊరంటే అమితమైన ప్రేమతో, గ్రామాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం సేవలు అందిస్తున్న మిర్యాల సోదరులు మరోసారి తమ విశాల హృదయాన్ని చాటుకున్నారు. గతంలో పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ ముఖద్వారం (ఆర్చి) నిర్మాణానికి, గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి మరమ్మత్తులకు, రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద జరిగే జాతర సందర్భంగా అన్నదాన కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ భక్తి--సేవల సమన్వయానికి నిదర్శనంగా నిలిచిన వారు, ఈసారి ప్రభుత్వ కార్యాలయాల భవనాల కోసం భూమి కొనుగోలుకు ముందుకొచ్చి గ్రామాభివృద్ధిలో తమ భాగస్వామ్యాన్ని మరింత బలపరిచారు.వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, మహిళా సంఘ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేయగా, గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి తగిన స్థలాలు లేక ఇబ్బందులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో ఆమనగల్ గ్రామానికి చెందిన మిర్యాల రామ్మూర్తి, సుధాకర్, వెంకటేశ్వర్లు భూమి కొనుగోలు నిమిత్తం రూ.2 లక్షల 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మిర్యాల సోదరులు మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాల కోసం భూమి అవసరమని ఆమనగల్ సర్పంచ్ పిల్లల సందీప్ కోరగానే, ఉన్న ఊరికి మేలు చేయాలనే సంకల్పంతో వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని స్పష్టం చేశారు.అదేవిధంగా సర్పంచ్ పిల్లల సందీప్ మాట్లాడుతూ... పుట్టిన గడ్డను మరిచిపోకుండా గ్రామ అవసరాలను గుర్తించి భారీ మొత్తంలో ఆర్థిక సహాయం అందించిన మిర్యాల సోదరులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. ప్రభుత్వ భవనాల నిర్మాణానికి వారి సహకారం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం మిర్యాల సోదరులను సర్పంచ్తో పాటు పాలకవర్గ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాలెం రాజు, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు బంటు చుక్కయ్య గౌడ్, ఏఈ బిందు, రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, లిఫ్ట్--21 చైర్మన్ మిర్యాల బిక్షమయ్య, వార్డు సభ్యులు దండం శ్రీను, ముండ్ల గంగయ్య, పెరుమాండ్ల నగేష్, కోల నాగరాణి, వల్లంపట్ల వెంకన్న, పెరుమాండ్ల రమణ, ఇటమల్ల వెంకన్న, నీరుడు జానమ్మ, కాంగ్రెస్ నాయకులు వల్లంపట్ల అబ్రహం, పిల్లల కృష్ణయ్య, కొడిదేల శంకర్, బిక్షమాచారి, కోటయ్య, బచ్చు జానయ్య, మోహన్, అంగన్వాడీ టీచర్లు కాంతమ్మ, అనిత, మహిళా సంఘం సభ్యులు నాగమణి, కలమ్మ, లలితతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు

**కెసిఆర్ గెలవగానే ఇచ్చిన హామీలు అమలుపరిచారు మరి మీ హామీలు ఏమయ్యాయి.**

**ఓడ ఎక్కే వరకు ఓడ మల్లన్న ఓడ నెక్కినంకల బోడ మల్లన్న అన్నట్లు ఉంది కాంగ్రెస్ పాలన :మాజీ మంత్రి హరీష్ రావు**



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 04:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇప్పటికీ ఒక హామీ కూడా నెరవేర్చలేదని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో బారాస ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు ఏమైనాట్లు అన్నారు. గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఇచ్చిన కేసీఆర్ గెలువగానే హామీలను మూడు నెలల్లోగా అమలు చేశాడు, మరి మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని అడిగితే బూతు మాటలు దురుసుగా సమాధానం ఇస్తున్నాడని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడడం సరికాదన్నారు. 15 రోజులుగా అమెరికా వెళితే రాష్ట్ర ప్రజలు, టీవీ ఛానల్లు ప్రశాంతంగా ఉన్నాయని తెలిపారు. మళ్లీ రెండు రోజుల నుండి లొల్లి మొదలైందని తెలిపారు. నర్సాపూర్ అభివృద్ధిలో అనువణువు బారాస మంజూరు చేసిన నిధులే ఉన్నాయని అన్నారు. ఉదయం చెబితే సాయంత్రం వరకు బస్సు డిపో నిర్మాణం మంజూరుకు అనుమతి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు ఓట్లు వేయమని అడిగితే హామీలు ఇవ్వండి అని ప్రశ్నించాలని సూచించారు. రాష్ట్రం నుండి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు,8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు ఇప్పటికి నిధులు తెచ్చింది ఏమీ లేదు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రం రాష్ట్రానికి మూటలు సర్దుతుంటే రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎంపీలు చూస్తూ ఉన్నారని అన్నారు. సంగారెడ్డి జిల్లా సీగాచి పరిశ్రమలో 52 మంది చనిపోయారు కోటి రూపాయలు ఇస్తామని చెప్పి వచ్చిన పరిశ్రమల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఇప్పటికీ నయా పైసా ఇవ్వలేదు అన్నారు. పరిశ్రమ యాజమాన్యం ఇచ్చిన రూపాయలు 25లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. నర్సాపూర్ మున్సిపల్ బరిలో ఉన్న 15 మంది కౌన్సిలర్లను అధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కౌన్సిలర్ బరిలో ఉన్న అభ్యర్థులను స్టేజి పైకి పిలిచి పరిచయం చేశారు హరీష్ రావు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 35 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి గంజి లక్ష్మి ఇంటింటి ప్రచారం



**నల్గొండ ప్రభాత సూర్య:** ఈనెల 11 జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 35వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి గంజి లక్ష్మి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్గొండ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రజా సేవకుడిగా కష్ట సుఖాలలో డివిజన్ ప్రజలతో పాలుపంచుకున్నానని, గెలిచిన తర్వాత మరుక్షణమే నూతన రేషన్ షాపు ఏర్పాటు చేయడం, కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించడం, వీధి దీపాలు, త్రాగునీరు సౌకర్యం, విద్యుత్ స్మశాన వాటిక ఏర్పాటు చేయడం, పారిశుద్ధ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వడం, గతంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు మహిళలకు ముగ్గుల పోటీలు చీరల పంపిణీ., యువతీ యువకులకు క్రికెట్, బ్యాట్మెంటన్, విజేతలకు నగదు ప్రోత్సహం అందజేయడం గణేష్ నవరాత్రుల, దుర్గాభవాని ఉత్సవాల భాగంగా విగ్రహాలను దాతల రూపంలో ఇప్పించడం, అంతర రాష్ట్ర దొంగలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని. పక్క ప్రణాళికతో, ప్రజల సూచనలు, సలహాలతో భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపడతానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు, వంద రోజులలో ఆరు గ్యారెంటీ స్కీములు ఎక్కడ తులం బంగారం, రైతులకు యూరియా, మహిళలకు 2500 రూపాయల చేయూత, విద్యార్థులకు స్కూటీల పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగాలని కాంగ్రెస్ అంటేనే అవినీతి, అక్రమాలని తెలిపారు. డివిజన్ ప్రజలు కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించగలరని మనవి. ఈ కార్యక్రమంలో ధనంజయ,ప్రకాష్, నాగరాజు, లక్ష్మీనారాయణ, శ్రీను, సువర్ణ, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బడ్జెట్ లో లక్ష ఇందిరమ్మ ఇళ్లు,






**ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన**

**మిర్యాలగూడ ఫిబ్రవరి 4:-( ప్రభాత సూర్య)** ఏప్రిల్ లో నూతన బడ్జెట్లో మరోసారి లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ పరిధిలోని గూడూరు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు. అంతకుముందు 200 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ నియోజకవర్గంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో మిర్యాలగూడ నుంచి మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందన్నారు. మొదటి సమరం మిర్యాలగూడ నుండి ప్రారంభమైందన్నారు. గత రెండేళ్లలో పేదలు, గిరిజన , బడుగు, బలహీన వర్గాలు , మహిళలు ,యువత కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజల ఆలోచన చేయాలన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. 10 సంవత్సరాలు నిరీక్షించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా 3.15 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. అంతకుముందు ఇచ్చిన దొడ్డు బియ్యం మిల్లర్లకు అమ్ముకోనడమే కాకుండా దానాకు పనికి వచ్చేదన్నారు. సన్నబియ్యంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని దీంతో 50 లక్షల కుటుంబాలు వెలుగు చూస్తున్నానన్నారు. గృహజ్యోతి కింద



వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. మిర్యాలగూడ రైస్ బోల్ ఆఫ్ తెలంగాణ గా మారిందన్నారు. అత్యధికంగా వరి పండించే ప్రాంతం మిర్యాలగూడ అని అధునాతన రైస్ మిల్లులు ఇక్కడ ఉన్నాయన్నారు.రైతు రుణమాఫీ కింద 25 లక్షల 30 వేల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు.రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 6000 చొప్పున ఒకేరోజు 9000 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేస్తామన్నారు.మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మరోసారి రైతు భరోసా నిధులు రైతులకు ఖాతాలో వేస్తామన్నారు. దేశంలోనే లక్ష 10,000 కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసిన ఏకైక తెలంగాణ రాష్ట్రమన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. ప్రతి సంక్షేమ పథకం ఆడబిడ్డలకు అందిస్తున్నామన్నారు.పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఒకటి 200 కోట్లతో నిర్మిస్తున్నామని,ఇలా రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నామన్నారు. గతంలో ప్రభుత్వం ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.తమ ప్రభుత్వం మొదటి విడతలోనే రూ.22,500 కోట్లతో నియోజకవర్గానికి 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలందరూ మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు కావాలని అడుగుతునన్నారన్నారు .ఏప్రిల్ లో నూతన బడ్జెట్ లో లక్షలాది ఇండ్లను పేదవారికి ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచేందుకు బాధ్యత తీసుకుంటున్నామన్నారు.రాష్ట్రంలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు.రెండేళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామన్నారు. 70 వేల మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, స్వయం సహాయక సంఘాల మహిళలను1000 బస్సులకు యజమానులను చేశామన్నారు.27 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీకి మహిళలకు రుణాలు ఇప్పించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో 17472 కోట్ల రూపాయలు ఖర్చు చేసామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీలలో రూ.2028 కోట్లు ఖర్చు చేశామన్నారు.భవిష్యత్తులో వేలాది కోట్ల రూపాయలను తెచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ అభివృద్ధికి మరికొన్ని నూతన పథకాలు మంజురుకు పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బాలు నాయక్ ,వేముల వీరేశం, పద్మావతిరెడ్డి, వంశీకృష్ణ, కుందూరు జైవీర్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామెల్, పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఉన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బిసి జేఏసీ నాయకుల అరెస్టు అక్రమం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ, ఫిబ్రవరి 4:– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల రాక సందర్భంగా ముందస్తుగా బీసీ జేఏసీ నాయకులను బుధవారం ఉదయం అదుపులోకి తీసుకొని మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు ఈ సందర్భంగా బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే సవాలుగా మారిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు ఆక్రమ ముందస్తు అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఆరెస్ట్ అయినా వారిలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, చిత్రం ఉమా ఉన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు.విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడే ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తే ఈ ప్రభుత్వానికి గద్ద దించే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఖబర్దార్ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల రాక సందర్భంగా ముందస్తుగా బీసీ జేఏసీ నాయకులను బుధవారం ఉదయం అదుపులోకి తీసుకొని మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు ఈ




సందర్భంగా బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే సవాలుగా మారిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు ఆక్రమ ముందస్తు అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఆరెస్ట్ అయినా వారిలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, చిత్రం ఉమా ఉన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు. విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడే ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తే ఈ ప్రభుత్వానికి గద్ద దించే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఖబర్దార్ అన్నారు.





## వనపర్తి పట్టణంలో 33 వ వార్డులో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘ రెడ్డి.

వనపర్తి: మిడిదొడ్డి మాధవి ఎస్ఎల్ ఎన్ రమేష్ వనపర్తి పట్టణంలోని 33 వ వార్డులో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ మేఘారెడ్డి మరియు మిడిదొడ్డి మాధవి ఎస్ ఎల్ ఎన్ రమేష్ 33 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ వార్డులో అభివృద్ధి కొరకు పాటుపడతామని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వృద్ధులకు పింఛన్లు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు మరియు సంక్షేమ పథకాల అమలు పరుస్తామని వార్డులో డ్రైనేజీ సమస్యలను తీరుస్తామని వెంకటేశ్వర స్వామి ఆలయాభివృద్ధికి పాటుపడతామని ప్రతి ఒక్కరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలుపరచడానికి తమ వంతు కృషి చేస్తామని ఇంటింటికి వెళ్లి చేతి గుర్తుకే ఓటు వేయాలని 33 వ వార్డు ప్రజలను కోరారు.

# పులిపాటి నగర్" లో యుగంధరుడి సందడి





పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్" కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు

పులిపాటి టవర్స్ లో మినీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన తుమ్మల తనయుడు

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం

చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ

ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన టీజీవో సంఘ రాష్ట్ర నేత ఏలూరి శ్రీనివాసరావు

వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి

వాకింగ్ ట్రాక్ ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ జోహారా ఫాతిమా

యుగంధర్ కు ముందుగానే జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించిన పులిపాటి కుటుంబీకులు

**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి):** పులిపాటి నగర్ లో "యుగంధరుడు" సందడి చేశారు. పులిపాటి నగర్ వాసులతో మమేకమై ఆద్యంతం ఆనందం పంచారు. "డాక్టర్ పులిపాటి వెల్ఫేర్ అసోసియేషన్" కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి మంగళవారం సాయంత్రం తుమ్మల తనయుడు యుగంధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులోని డాక్టర్ పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కొలువుదీరింది. ఈ సందర్భంగా విచ్చేసిన తుమ్మల యుగంధర్ కు పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఘన స్వాగతం లభించింది. పురోహితుల వేద మంత్రాల నడుమ ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణ సాక్షిగా పూలవర్షంతో ఆయనను పులిపాటి నగర్ లోకి ఆహ్వానించారు. అలాగే వివిధ మతాధిపతుల సమక్షంలో యుగంధర్ ను ఆశీర్వదించి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గజ మాలతో శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి బర్త్ డే కేకును కట్ చేయించారు. పులిపాటి ప్రసాద్ సతీమణి పద్మప్రియ కుమార్తెలు శ్రీ వైష్ణవి శ్రీలేఖ్యతో పాటు ఇతర కుటుంబ సభ్యులు యుగంధర్ ను సాదరంగా ఆహ్వానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో యుగంధర్ పాల్గొని మారేడు చెట్టును నాటి పులిపాటి నగర్ లో తన పుట్టిన రోజు జ్ఞాపకాన్ని పదిలం చేసుకున్నారు.

**మినీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన తుమ్మల తనయుడు**

పులిపాటి నగర్ లో అత్యంత అధునాతన సౌకర్యాలతో నిర్మించిన పులిపాటి టవర్స్ లో అన్ని హంగులతో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్ ను తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ లాంఛనంగా ప్రారంభించారు. సకల వసతులతో నిర్మించిన ఈ మినీ ఫంక్షన్ హాల్ ను తిలకించిన యుగంధర్ మంత్రముగ్ధుడయ్యారు. అలాగే టవర్స్ లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఇక ఓపెన్ జిమ్ ను గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర నేత ఏలూరి శ్రీనివాసరావు ప్రారంభించగా వాటర్ ప్లాంట్ ను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి వాకింగ్ ట్రాక్ ను ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ జోహారా ఫాతిమా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమామిళ్ల నాగేశ్వరరావు, బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసిరెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**పులిపాటితో నాది చిన్ననాటి అనుబంధం: తుమ్మల యుగంధర్**

డాక్టర్ పులిపాటి ప్రసాద్ తో తనకు చిన్ననాటి నుంచే అనుబంధం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఉద్ఘాటించారు. తుమ్మలతో అత్యంత సాన్నిహిత్యంగా ఉండే పులిపాటి తానను కూడా ఎంతో ఆప్యాయంగా పలకరించే వారని తన అనుభవాన్ని పంచుకున్నారు. పులిపాటి నగర్ పేరుతో నిర్మించిన ఈ కాలనీ అభివృద్ధి కోసం ఏర్పాటైన "పులిపాటి వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా యుగంధర్ అభినందించారు. పులిపాటి నగర్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకురాగానే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని స్పష్టం చేశారు. పులిపాటి ప్రసాద్ అనేక రూపాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి వ్యక్తిగత ఆంతరంగికుడిగా పని చేసిన అనుభవం పులిపాటికే దక్కిందని ప్రశంసించారు. ఆ తర్వాత తుమ్మల సహచర్యంతో పార్టీలో అనేక పదవులు ఎంతో నిబద్ధతగా నిర్వహించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో పులిపాటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

### పేద విద్యార్థుల పెన్నిధి పులిపాటి..: డిప్యూటీ మేయర్ జోహారా ఫాతిమా

పులిపాటి విద్యా సంస్థలను స్థాపించి ఎందరో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేదల పెన్నిధిగా పేరుగాంచారని ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ జోహారా ఫాతిమా కొనియాడారు. ఆయన తన విద్యా సంస్థలను సేవాభావంతోనే నెలకొల్పడం విశేషమని అభినందించారు. ఓవైపు రాజకీయాల్లో క్రియాశీలకంగా పని చేస్తూ మరో వైపు విద్యా సంస్థల అధినేతగా పులిపాటి పేరు గడించడం సాధారణ విషయంకాదని తెలిపారు.

**అవార్డుల ఘనాపాటి మన పులిపాటి: ఖమ్మం నగర మేయర్ కునుకొల్లు నీరజ**

దేశ ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా అనేక మంది ప్రముఖుల చేత అవార్డులను పొందిన ఘనాపాటి మన పులిపాటి ప్రసాద్ అని ఖమ్మం నగర మేయర్ కునుకొల్లు నీరజ అభినందించారు. కళాశాలల నిర్వహణతో పాటు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పులిపాటి ప్రజలకు మరింత చేరువయ్యారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఆయన చేపట్టే సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతుగా సహాయ, సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు .

**పులిపాటి రాజకీయంగా ఎన్నో కష్టనష్టాలను చవిచూశారు.. : టీజీవో రాష్ట్ర నేత ఏలూరి శ్రీనివాసరావు**

డాక్టర్ పులిపాటి ప్రసాద్ రాజకీయంగా ఎన్నో కష్టనష్టాలను చవి చూశారని టీజీవో రాష్ట్ర నేత ఏలూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్టీఆర్ వద్ద పని చేసిన అనుభవం కలిగిన పులిపాటి ఆ తర్వాత ఎన్నో ఒడిదుడుకులను చవి చూశారని గుర్తు చేశారు. తనకు ఎంతో కాలంగా ఆయనతో సాన్నిహిత్యం ఉందని, తను రాజకీయంగా పడిన ఇబ్బందులను గమనిస్తూ ఉండేవాడినని తెలిపారు. ముఖ్యంగా గడిచిన పదేళ్ల కాలంలో పులిపాటిని రాజకీయంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని వివరించారు. అకారణంగా తనను, పులిపాటిని ఇబ్బంది పెట్టినవారు ఇవాళ రాజకీయంగా మనుగడలో లేకుండా పోయారని గుర్తు చేశారు. పులిపాటికి తాను ఎప్పటికీ అండదండగా నిలుస్తానని స్పష్టం చేశారు.

**అభివృద్ధి, ఐకమత్యమే ఎజెండాగా పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్: డా.పులిపాటి ప్రసాద్**

పులిపాటి నగర్ ప్రాంత అభివృద్ధితోపాటు ఈ ప్రాంతంలో నివశించే ప్రజల ఐకమత్యమే ప్రధాన ఎజెండాగా పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ రూపుదిద్దుకుందని డాక్టర్ పులిపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధితోపాటు చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధిని సైతం ఆకాంక్షిస్తూ ఈ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాచరణలు రూపొందిస్తుందని తెలిపారు. 320 కుటుంబాలు కలిగిన పులిపాటి నగర్ శ్రేయస్సు కోసం 32 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కుల, మత, రాజకీయ వ్యత్యాసంతో పని లేకుండా సామాజిక సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రభుత్వపరమైన అభివృద్ధికి సహకరించడం, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం, సమాజంలో నైతిక విలువలను పెంపొందించడం, ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ సిటిజన్లు, వికలాంగులకు సేవ చేయడం వంటి మహోన్నత కార్యక్రమాల కూర్పుతో "పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్" ఏర్పడిందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా, కుల, మత వర్గాలతో ప్రమేయం లేకుండా ఈ వెల్ఫేర్ అసోసియేషన్ పని చేస్తుందని, ఇందుకు ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించాలని పులిపాటి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**పులిపాటి ప్రసాద్ గౌరవాధ్యక్షుడిగా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం..**

డాక్టర్ పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కొలువుదీరింది. పులిపాటి ప్రసాద్ గౌరవ అధ్యక్షుడిగా కొలువైన ఈ కార్యవర్గం 32 మంది సభ్యులతో తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు ప్రమాణ స్వీకారం చేసింది. ఖమ్మం పట్టణ కాంగ్రెస్ ప్రముఖ నాయకులు

యల్నాటి కోటేశ్వరరావు స్వాగతోపన్యాసం తో ప్రారంభించ బడింది. అసోసియేషన్ ప్రెసిడెంట్ గా పట్నాయక్ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఊరుకూరి మాధవరావు, కోశాధికారిగా మాశెట్టి వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా మేడ వెంకటేశ్వరరావు, వీరారెడ్డి ఎంపికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా బైరెడ్డి శ్రీలత రెడ్డి, బుద్ధ శ్రీకాంత్, పి సత్యనారాయణ, జొన్నలగడ్డ రమా తులసి, మందడపు శ్యామలాదేవి, ముక్కపాటి నిర్మల, చెరుకుమళ్ల రవి, చెరుకూరి సందీప్, దీనా రాణి, సీహెచ్ వీరభద్రం, వెంకటేశ్వర రెడ్డి తదితరులతో కూడిన నూతన కార్యవర్గం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసింది.

**విజేతలకు బహుమతులు..**


సంక్రాంతి పండుగ సందర్భంగా పులిపాటి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. క్రీడా పోటీలు మానసిక, శారీరక సమతుల్యతను కాపాడతాయని తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. అనంతరం పులిపాటి విద్యా సంస్థల పిల్లల చేత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఖమ్మం పౌరసమితి ప్రముఖులు ఖాదర్ బాబా, గోళ్ళ రాధాకృష్ణ,గుమ్మడివెల్లి శ్రీనివాస్, పోలీసు వెంకన్న, అడ్వకేట్ హైమవతి, కీసర పద్మజారెడ్డి, కొదుమూరి జగన్నాథం, సిద్ధంశెట్టి శ్రీకాంత్

అనంతరెడ్డి, కాజా వెంకటేశ్వరావు, కోదుమూరి భద్రయ్య, బాణాల లక్ష్మణ్, పాలకుర్తి నాగేశ్వర రావు, మజీద్, ఖమ్మం పుర ప్రముఖులు, అత్యధిక సంఖ్యలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## మా కుటుంబ శ్రేయోభిలాషి పులిపాటి..

**ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ చౌదరి**

డాక్టర్ పులిపాటి ప్రసాద్ మా కుటుంబ శ్రేయోభిలాషి అని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి గుర్తు చేసుకున్నారు. పులిపాటి టవర్స్ లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఈ సందర్భంగా దీపక్ ప్రారంభించారు. రాజకీయాల్లో ఉన్నత విలువలను కొనసాగిస్తూ నేటికీ అదే విలువలతో సమాజంలో మంచి పేరు తెచ్చుకున్న ఘనతను పులిపాటి సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. మేమిద్దరం విభిన్న రాజకీయ పార్టీల్లో క్రియాశీలకంగా పని చేస్తున్నప్పటికీ రాజకీయంగా అనేక సలహాలు, సూచనలు ఇచ్చేవారని గుర్తు చేశారు. రాజకీయంగా, విద్యా సంస్థల అధినేతగా భవిష్యత్తులో పులిపాటి మరింత ఎత్తుకు ఎదగాలని దీపక్ చౌదరి ఆకాంక్షించారు.



## 36వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి పుట్ట వెంకన్న ఇంటింటి ప్రచారం

**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో భాగంగా 36 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్ట వెంకన్న ఇంటింటి బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డు మరియు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. గెలిచిన మరుక్షణమే నూతన సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి దొంగతనాలను అరికట్టడం, ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మా ఆధ్వర్యంలో అందాయని త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, సేవ మాత్రమే నమ్ముకున్న ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ, ప్రజాసేవ ప్రధాన ఎజెండా యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనలో తోడ్పడుతానని నూతన పార్కును వ్యాయామశాల, గ్రంథాలయ ఏర్పాట్లు మొదలగు వాటిని ఏర్పాటు చేపిస్తానని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించగలరని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## 13 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి రాధిక యుగంధర్ రెడ్డి ఇంటింటి ప్రచారం






**నల్గొండ ప్రభాత సూర్య:** ఈనెల 11 జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 13 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి రాధిక యుగంధర్ రెడ్డి ఇంటింటి ప్రచారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్గొండ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రజా సేవకుడిగా కష్ట సుఖాలలో డివిజన్ ప్రజలతో పాలుపంచుకున్నానని, గెలిచిన తర్వాత మరుక్షణమే నూతన రేషన్ షాపు ఏర్పాటు చేయడం, కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించడం, వీధి దీపాలు, త్రాగునీరు సౌకర్యం, విద్యుత్ స్మశాన వాటిక ఏర్పాటు చేయడం, పారిశుద్ధ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వడం, గతంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు మహిళలకు ముగ్గుల పోటీలు చీరల పంపిణి., యువతీ యువకులకు క్రికెట్, బ్యాట్మెంటన్, విజేతలకు నగదు ప్రోత్సహం అందజేయడం గణేష్ నవరాత్రుల, దుర్గాభవాని ఉత్సవాల భాగంగా విగ్రహాలను దాతల రూపంలో ఇప్పించడం, అంతర రాష్ట్ర దొంగలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని. పక్క ప్రణాళికతో, ప్రజల సూచనలు, సలహాలతో భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపడతానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు, వంద రోజులలో ఆరు గ్యారెంటీ స్కీములు ఎక్కడ తులం బంగారం, రైతులకు యూరియా, మహిళలకు 2500 రూపాయల చేయూత, విద్యార్థులకు స్కూటీల పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగాలని కాంగ్రెస్ అంటేనే అవినీతి, అక్రమాలని తెలిపారు. డివిజన్ ప్రజలు కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించగలరని మనవి. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం 25వ వార్డులో ముమ్మరంగా బిఆర్ఎస్ ప్రచారం

**కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న అభ్యర్థి నాశబోయిన కనకయ్య**



**ఖమ్మం ప్రభాత సూర్య ప్రతి నిధి):** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 25వ వార్డులో కారు గుర్తుపై ఓటు వేయాలని సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాశబోయిన కనకయ్య బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను పోరాడి సాధించుకున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం చేసిన కెసిఆర్ పోరాటాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. అనేక హామీలు ఇచ్చి అమలు చేస్తామని ప్రజలను తప్పుదారి పట్టించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసంచేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపనతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని నాశబోయిన కనకయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే వ్యర్థం కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : మోత్కుపల్లి నర్సింహులు, బీర్ల ఐలయ్య





**ఆలేరు, ఫిబ్రవరి 4, ప్రభాత:** ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే అది వృర్థమవుతుందని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 1, 8, 9, 10, 11, 12వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ చేయి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాకారం అవుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్--బీజేపీల మధ్య చీకటి ఒప్పందం ఉందని విమర్శించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలతో బహిరంగంగా పొత్తు కుదుర్చుకొని సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఆలేరు పట్టణంలోని ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతోందని, మున్సిపాలిటీలోని 12కు 12 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారు యాదగిరి, పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ముదికొండ శ్రీకాంత్, తలపల్లి మహేష్, ఎండీ సలీం, బీజాన భాస్కర్, సాగర్ రెడ్డి పాల్గొన్నారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆలేరు, ఫిబ్రవరి 4, ప్రభాత:** ఆలేరు పట్టణంలోని విశ్వభారతి విద్యాలయంలో విద్యనభ్యసించిన 1998--1999 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆలేరు దినేష్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాపురెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, ఉమామహేశ్వరి , విజయ్ జలంధర్ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు . సమ్మేళనం ఆత్మీయ వాతావరణం ఉత్సాహం గా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టి. సత్యనారా యణ రెడ్డి, వి. రవీందర్, పి. స్వామి, ఎల్. నవీన్, బి. నవీన్, ప్రమోద్ రెడ్డి, శ్రీకాంత్, యాకుబ్, ఎస్. దయాకర్, బాల సిద్ధులు, మౌనిక రెడ్డి, లావణ్య రెడ్డి, శిల్పా, జోస్ నా, జ్యోతి జాదవ్, బి. శాంతి, మమత, సంధ్య, ఉదయ శ్రీ, జి. నందిని, సంగీత, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇచ్చి గెలిపించండి వార్డు ప్రజలకు అండగా ఉంటా



**ఆలేరు, ఫిబ్రవరి 4,ప్రభాత:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బుధవారం బీజేపీ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పాశికంటి సంపత్ కుమార్ ఇంటింటికి జోరు గా వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కమ లం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలి పించాలని ఓటర్లను కోరారు. బీజేపీ పార్టీ అగ్ర నాయకత్వం ఆశీస్సులతో, ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి, వాటి పరిష్కా రానికి శక్తివంచన లేకుండా కృషి చేసా నని హామీ ఇచ్చారు. వార్డులో తాగునీటి ఎద్దడి, విద్యుత్ దీపాల సమస్య, అధ్వా నంగా ఉన్న రోడ్ల పరిస్థితిని మెరుగు పరుస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పెరపు ఆనంద్, పాశికంటి చందు, తదితరులు పాల్గొన్నారు.

## పులి జాడలతో జనం బెంబేలు

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

జనగామ: పెద్దపులి సంచారం ఇప్పుడు మూడు జిల్లాల వాసులను భయాందోళనకు గురి చేస్తోంది. సిద్దిపేట, యాదాద్రి, జనగామ జిల్లాల సరిహద్దుల్లో తిరుగుతున్నట్లుగా గుర్తించారు. జనగామ మండలంలోని సిద్దెంకి, పెంబర్తి, పెద్దరాంచర్లలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. యాద్రాది భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ మీదుగా పెద్దపులి జనగామకు ప్రవేశించినట్లు రైతులు అటవీశాఖ, పోలీసులు సమాచారం అందించారు. దీంతో అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి పులి పాదముద్రలను సేకరించారు.

## ఒకటో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించండి ...ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ....



**ఆలేరు ఫిబ్రవరి 4 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతలపణి సునీత శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని గడపగడపకు తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఐలన్న ప్రచారంతో ఒకటో వార్డు ప్రజల నుండి భారీ స్పందన వచ్చింది .అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చేయి గుర్తుపై ఓటు వేసి సునీత శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్మన్ బండ్రు శోభారాణి. టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి. డిసిసి మాజీ అధ్యక్షులు అందం సంజీవరెడ్డి. నీలం పద్మా వెంకటస్వామి. పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్. మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు. మాజీ ఎంపీపీ అశోక్. కట్ట గుమ్ముల విద్యాసాగర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులు ఒక్కరు ఉన్న 100 మందితో సమానం.



### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

కమ్యూనిస్టులు ఒక్కరున్న 100 మందితో సమానమని ప్రభుత్వ బీర్ల ఐలయ్య కొనియాడారు. ఆలేరు లోని ఒకటో వార్డ్ లో బుధవారం సంతోషిమాత ఆలయంలో పూజలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు సిపిఎం పార్టీ కార్యకర్తలు గుంపుగా వచ్చి కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా ప్రచారం . నిర్వహిస్తున్న ఆనందంలో కమ్యూనిస్టు పార్టీలు ప్రశ్నించే గొంతుకలని వారి అవసరం ప్రస్తుతం దేశానికి ఎంతో ఉందన్నారు. ఆలేరు పట్టణాన్ని అన్ని వార్డులు అభివృద్ధి చేసేందుకు తాను ప్రత్యేక శ్రద్ధ పెడతానన్నారు. ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి నోచుకోకుండా చేసిన బి ఆర్ ఎస్ పార్టీని11వ తేదీన జరిగే ఎన్నికల్లో ఆలేరు పెద్దవాగులో బొంద పెట్టాలన్నారు. అభివృద్ధి కోసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను వేడుకున్నారు. 8 వార్డు నుండి 12 వార్డు వరకు వరుసగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సిపిఐఎం కార్యకర్తలు ఉత్సాహంగా పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్రు శోభారాణి టిసిసిపి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి. ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఎస్ దాస్ మండల పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటరాజు సిపి ఐఎం పార్టీ జిల్లా ఎంఏ ఇక్బాల్ మొరిగాడ రమేష్ మాజీ సర్పంచ్ జూకంటిపాలు. వడ్డేమాన్ బాలరాజు చేన్న రాజేష్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## 36వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి పుట్ట వెంకన్న ఇంటింటి ప్రచారం

**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో భాగంగా 36 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్ట వెంకన్న ఇంటింటి బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డు మరియు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. గెలిచిన మరుక్షణమే నూతన సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి దొంగతనాలను అరికట్టడం, ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మా ఆధ్వర్యంలో అందాయని త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, సేవ మాత్రమే నమ్ముకున్న ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ, ప్రజాసేవ ప్రధాన ఎజెండా యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనలో తోడ్పడుతానని నూతన పార్కును వ్యాయామశాల, గ్రంథాలయ ఏర్పాట్లు మొదలగు వాటిని ఏర్పాటు చేపిస్తానని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించగలరని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## అంధకారం లో ఆలేరు వివేకనంద చౌరస్తా రోడ్డు....



**ఆలేరు ఫిబ్రవరి 4 ప్రభాత సూర్య:** గత ప్రస్తుత పార్టీల పాలకుల వలన నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు మున్సిపాలిటీ ఏ రంగంలో అభివృద్ధి చెందింది అని బిజెపి నాయకులు బందెల సుభాష్ అన్నారు. ఆలేరు పట్టణం వివేకానంద ప్రధాన చౌరస్తా నుంచి మంతపురి రోడ్డులో నెల రోజులుగా వీధి వెలగక అంధకారం కారు చీకట్లు అలుముకుని అండర్పాస్ నిర్మాణం వద్ద ప్రమాద సూచిక లేకపోవడంతో తరచూ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. దీనికి కారకులు ఎవరు మున్సిపాలిటీ అధికారులకు చేవిన వేసిన కూడా పట్టించుకోవడం లేదని అతి చిన్న సమస్యను పరిష్కరించలేని వారు నియోజకవర్గమైన హెడ్ క్వార్టర్ లో పెద్ద పెద్ద సమస్యలు ఎలా పరిష్కరించగలరనీ అన్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా అంధకారం నిర్వీర్యమైన పట్టణ అభివృద్ధి మరి పట్టణానికి మంజూరైన కోట్లాది రూపాయలను ఎవరు దిగమింగారో తెలుపాలని అన్నారు. ఎన్నికల అప్పుడు లేనిపోని వాగ్దానాలు ఇచ్చి ఎన్నికల తర్వాత ఒడ్డు చేరినాక తెప్ప తగలేసినట్టు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అందుబాటులో ఉండడం లేదని , మరి ప్రజలారా ఆలోచించి ఈసారి ప్రజా సమస్యలను ప్రశ్నించి పోరాడే వారికి పరిష్కరించే వారికిఅలోచించి ఓటు వేయాలని కోరారు.

## బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి ...

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి...

**ఆలేరు ఫిబ్రవరి 4 ప్రభాత సూర్య :** ఆలేరు పట్టణంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి రెండో వార్డ్ మరియు మూడవ వార్డు లలో ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అలాగే కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత 420 హామీలను అమలు చేయక ప్రజలను మోసగించారని మున్సిపల్ ఎన్నికలలో ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మోతే కనకమ్మ వెంకటేష్ ,యాట శివ, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్. మాజీ ఎంపీపీ క్యాశగల్ల అనసూయ జిల్లా నాయకులు కొలుపుల హరినాథ్ ,మాజీ కౌన్సిలర్ బేతి రాములు ,మాజీ సర్పంచ్ రామ్ గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ గిరిరాజు వెంకటయ్య , సీనియర్ నాయకులు సిరిగిరి విద్యాసాగర్. యాట విజయలక్ష్మి భవాని ,బండ్రు ఆంజనేయులు పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.